# هل سألت نفسك؟ من خلقك؟ ولماذا؟ وماذا بعد الموت؟ (للجمعية)

# నీవు నీ స్వయాన్ని ప్రశ్నించుకున్నావా? నిన్ను ఎవరు సృష్టించారు? మరియు ఎందుకు? మరణంతరం ఏమి జరుగుతుంది?

## నీవు నీ స్వయాన్ని ప్రశ్నించుకున్నావా? నిన్ను ఎవరు సృష్టించారు? మరియు ఎందుకు? మరణంతరం ఏమి జరుగుతుంది?

ఇస్లామీయ విషయాలను వివిధ భాషలలో ప్రజలకు అందించడానికై సేవచేస్తున్న సంఘంలోని శాస్త్రీయ కమిటీ (లేదా: విజ్ఞానవేత్తల సంఘం)


## నీవు నీ స్వయాన్ని ప్రశ్నించుకున్నావా? నిన్ను ఎవరు సృష్టించారు? మరియు ఎందుకు? మరణంతరం ఏమి జరుగుతుంది?


## ఇస్లామీయ విషయాలను వివిధ భాషల లో అందించ చేయటానికి సేవ చేస్తున్న సంఘం లోని శాస్త్రీయ కమిటీ

వివిధ భాషలలో ఇస్లామీయ సాహిత్య సేవా సంఘం యొక్క శాస్త్రీయ కమిటీ

నిన్ను ఎవరు సృష్టించారు ఓ మనిషీ? నీ శరీరాన్ని సూక్ష్మదర్శినిలో చూచినట్లయితే, నీవు ఒక అద్భుతమైన మరియు ఖచ్చితమైన లోకాన్ని చూస్తావు. నీ శరీరంలోని ప్రతి కణంలో సంక్లిష్టమైన జన్యు సమాచారాన్ని కలిగిన గూఢ సంకేతాలు (షిఫర్‌లు) ఉన్నాయి. ఈ సంకేతాలను ఎవరు రచించాడు? వాటిని

తగిన స్థలంలో ఎవరు ఏర్పాటు చేశాడు? ఈ విషయం మీద నీవు నీతోనే ఎన్నడైనా ప్రశ్నించుకున్నావా?

ప్రతి ఎత్తయిన నిర్మాణం, ప్రతీ సాధారణమైన ఇల్లు, దాని సృష్టికర్త యొక్క కథను చెబుతుంది; ఈ విశాలమైన విశ్వం దాని అందం, ఖచ్చితత్వం మరియు క్రమపద్ధతితో సృష్టికర్త లేకుండా ఉనికిలోకి వచ్చిందని ఎలా నమ్మగలము?!

ఓ మనిషీ! అత్యుత్తమంగా తయారైన ఒక స్మార్ట్‌ఫోన్ అకస్మాత్తుగా ఎటువంటి రూపకర్త లేకుండా తలెత్తిందని నీకు ఎవరు చెప్పినా, నీ బుద్ధి దాన్ని ఎలా అంగీకరిస్తుంది?లేక, అనేక పరికరాలతో కూడిన ఒక సంక్లిష్టమైన నెట్‌వర్క్, పరస్పర సమన్వయంతో, ఖచ్చితత్వంతో పనిచేస్తోందని, కానీ దానికి ఎటువంటి ప్రోగ్రామర్ గానీ పర్యవేక్షకుడు గానీ లేదని చెప్పినా — నీ మనసు దాన్ని ఎలా ఒప్పుకుంటుంది? అలాగే, ఈ మహావిశ్వం — ఇందులో ఉన్న అద్భుతమైన క్రమబద్ధత, సృజనాత్మకత, ఖచ్చితమైన నియమాలు, సమగ్రమైన వ్యవస్థ — ఇవన్నీ కలిగి ఉన్నదీ విశ్వం ఎటువంటి సృష్టికర్త లేకుండా ఉద్భవించిందని చెప్పడాన్ని బుద్ధి ఎలా అంగీకరిస్తుంది?!

ఈ విశ్వంలోని ప్రతి భాగం — అత్యంత చిన్న అణువులోనించి, అతి పెద్ద నక్షత్రగోళం వరకూ — దాని సృష్టికర్త మహత్తును సూచిస్తోంది; బుద్ధిపరంగా చూస్తే, ఈ విధంగా ఖచ్చితంగా క్రమబద్ధమైన వ్యవస్థ గందరగోళం నుంచీ ఉద్భవించిందనడం అసంభవం. ఈ విశ్వం శూన్యంనుంచి ఉద్భవించిందని, లేకపోతే ఈ

అద్భుతమైన, సంక్లిష్టమైన వ్యవస్థ అంధమైన యాదృచ్ఛికత ఫలితమని — బుద్ధి తిరస్కరిస్తుంది!

ఎలాగైతే  సరైన బుద్ధి మరియు సహజ స్వభావం (ఫిత్రత్) మనిషిని ఈ విశ్వానికి ఒక సృష్టికర్త ఉన్నాడని విశ్వసించడానికి దారితీస్తాయో — అదేవిధంగా అవే మనల్ని ఆ సృష్టికర్త యొక్క లక్షణాలు, మనపై ఉన్న ఆయన యొక్క హక్కు గురించి ఆలోచించడానికి ప్రేరేపిస్తాయి.

ఈ సృష్టికర్త యొక్క గుణగణాల గురించి ఆలోచించడం అనేది ఆయన పరిపూర్ణతను మరియు లోపం నుండి ఆయన పరిశుద్ధతను గురించి లోతైన అవగాహనకు ద్వారాలు తెరుస్తుంది.

ఇది సృష్టికర్త ప్రతీ సౌందర్యం మరియు మహోన్నత గుణాలను కలిగి ఉన్నాడని అర్థం, ఎందుకంటే పరిశుద్ధుడైన ఆయన ప్రతీ వస్తువుపై సామర్థ్యం కలవాడు, ప్రతీ విషయాన్ని తెలిసినవాడు, తన సృష్టి మరియు విధి వ్రాతలో వివేకవంతుడు. ఈ సంపూర్ణతం కేవలం ఒక అవకాశం కాదు కానీ ఒక మానసిక అవసరం, ఎందుకంటే ఆయన గుణాలలో ఏ లోపం ఉన్నా అది సృష్టి మరియు నిర్వహణలో లోపాన్ని కలిగిస్తుంది, ఇది మనం ఈ విశ్వంలో చూస్తున్న నైపుణ్యానికి విరుద్ధం.

లోపము నుండి పరిశుద్ధతను కొనియాడటం సృష్టికర్త తన సృష్టిరాసుల నుండి స్వతంత్రుడని సూచిస్తుంది, ఆయనకు ఎవరి అవసరము లేదు, కానీ అందరూ తమ ఉనికి మరియు నిలకడలో ఆయనపై ఆధారపడినవారు. ఆయన పరిశుద్ధుడు, ఆయనకు

భాగస్వామి మరియు సంతానం లేవు, ఎందుకంటే అవి లోపము మరియు అసమర్థత యొక్క లక్షణాలు, మరియు అల్లాహ్ మహోన్నతుడు ఆ అన్నిటి నుండి పరిశుద్ధుడు.

అయితే అల్లాహ్ మహోన్నతుడైన సృష్టికర్త, సంపూర్ణత మరియు మహిమలతో కూడిన గుణాలను కలిగి ఉన్నవాడు, ఆయన మనల్ని మరియు ఈ విశ్వాన్ని అనస్థిత్వం నుంచి ఉనికిని ప్రసాదించాడు, ఆయన దానిలోని అన్నింటికీ యజమాని, ఆయన మనకు జీవనోపాధిని ప్రసాదించి తన కరుణతో మమ్మల్ని చుట్టుముట్టాడు, ఆయన అన్నింటిని నిర్వహించి నియంత్రిస్తున్నాడు; కాబట్టి మనం ఆయనకు కృతజ్ఞతలు తెలపకూడదా? ఆయన ప్రసన్నతను ఎలా పొందాలో, మనపై ఉన్న ఆయన హక్కును ఎలా నిర్వర్తించాలో, మరియు మన సృష్టి యొక్క ఉద్దేశ్యాన్ని ఎలా సాధించాలో తెలుసుకోవడానికి ప్రయత్నించకూడదా?

అల్లాహ్ మనల్ని సృష్టించి మన నుండి ఏమి కోరుకుంటున్నాడో మనకు తెలియజేయకుండా వదిలేయడం తర్కసమ్మతమా? మనం ఇక్కడ ఎందుకు ఉన్నాం? మన ఉనికి లక్ష్యం మరియు ఉద్దేశ్యం ఏమిటి? మరణం తర్వాత మనకు ఏమి జరుగుతుంది?

ఒక వ్యక్తి ఒక అద్భుతమైన కోటను నిర్మించి, దానిని అత్యాధునిక సాంకేతికతతో సమకూర్చి, నిర్మాణం పూర్తయిన వెంటనే, ఎటువంటి కారణం లేకుండా దానిని పూర్తిగా కూల్చివేయడానికి ముందుకు వస్తే, ఆ వ్యక్తిని జ్ఞానవంతుడిగా

వర్ణించగలమా? బుద్ధిమంతుడికి తగినట్లుగా ఈ చర్యను వ్యర్థంగా పరిగణించకపోవడం సహజమేనా?

ఇది ఒక మనిషి విషయంలో అంగీకారయోగ్యం కాని చర్య అయితే, సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడైన అల్లాహ్ ఈ అద్భుతమైన విశ్వాన్ని సృష్టించి, ఆ తరువాత దానిని ఎటువంటి లక్ష్యం లేకుండా లేదా జ్ఞానం లేకుండా ధ్వంసం చేస్తాడని ఎలా ఊహించగలము?!

అల్లాహ్ మనుషులను గొప్ప విజ్ఞతతో సృష్టించాడు, ఆయన ఒక్కడి ఆరాధన చేయటానికి, ఆయనతో పాటు దేనిని సాటి కల్పించకపోవటానికి. మరియు ఈ లోకంలో వారిని పరీక్షించటానికి సృష్టించాడు. మరియు వారికి ఒక నిర్ణీత సమయాన్ని కల్పించాడు, ఆ సమయం న్యాయస్థానం రోజున వారు పునరుత్థాపించబడతారు, వారి క్రియలపై లెక్క తీసుకోబడతారు. కాబట్టి, ఎవరు అల్లాహ్ పట్ల విశ్వాసం చూపించి ఆయన పిలుపుకు స్పందిస్తారో వారికి నిత్యమైన స్వర్గ సుఖం లభిస్తుంది. మరియు ఎవరు సత్యం నుండి విముఖత చూపుతారో వారు నరకవాసులలో ఉంటారు.

కాబట్టి ఆరాధన మనమీద ఉన్న ఒక తప్పనిసరి హక్కు, ఎందుకంటే అది మన ఉనికికి ఉద్దేశించిన లక్ష్యం. అదే మన కృతజ్ఞతకు మరియు అల్లాహ్ తఆలాను ప్రభువు, మరియు ఆయననే పూజించదగినవాడు అన్న నమ్మకానికి సూచన.

ఆలోచించండి, అల్లాహ్ సుబ్హానహు వ తఆలా మిమ్మల్ని సృష్టించినవాడు మరియు వినికిడి, చూపు వంటి అనేక

అనుగ్రహాలతో మిమ్మల్ని సత్కరించాడు. ఆయన మీకు లెక్కలేనన్ని అనుగ్రహాలను ప్రసాదించాడు. మీ శిరాలలో రక్తాన్ని ప్రవహింపజేసే, నీరు మరియు గాలిని మీకు ప్రసాదించేది ఆయనే. మీరు ప్రతి క్షణం ఆయనకు అవసరమైనవారు. ఆయన కరుణ మరియు సంరక్షణ లేకపోతే, మీరు నశించి, మీ శక్తి తరిగిపోతుంది. వాస్తవానికి, ఆయన సుబ్హానహు వతఆలా మీ తల్లి గర్భంలో మీరు చంటి పిల్లలుగా ఉన్నప్పుడు, మీకు ఆహారోపాధిని ప్రసాదించడానికి బాధ్యత తీసుకున్నాడు, మీరు ఏమీ చేయలేని స్థితిలో ఉన్నప్పుడు కూడా.

ఈ మహోన్నత సృష్టికర్తను మీరు ఎలా ఆరాధించాలో ఆయన కోరిన విధంగా ఆరాధించడానికి అర్హుడు కాదా? మీరు మీ తల్లికి బహుమతి ఇవ్వాలనుకుంటే, మీ ఇష్టానికి అనుగుణంగా ఎంచుకుంటారా, లేక ఆమెకు ఇష్టమైనదాన్ని తెలుసుకుని ఆమెను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తారా? అలాగే, అల్లాహ్ యొక్క ఆరాధన కూడా మన ఇష్టాలకు లేదా మన పూర్వీకుల సంప్రదాయాలకు అనుగుణంగా కాకుండా, ఆయన కోరిన విధంగా మరియు ఆయన ఆదేశించిన విధంగా ఉండాలి.

ఆరాధన అనేది ఒక్కడైన అల్లాహ్ కొరకే ప్రత్యేకించాలి. మరియు ఆయనకు భాగస్వామి ఎవరూ లేరు. మరియు తన సృష్టికర్త కాకుండా మరెవరినీ ఆరాధించటం సమ్మతం కాదు. మరియు నరకంలో శాశ్వతంగా ఉండటానికి కారణమయ్యే ఘోరమైన పాపం అల్లాహ్ తో షిర్క్ చేయడం. అంటే, అల్లాహ్ ను తప్ప మరెవరినైనా ఆరాధించడం, ఉదాహరణకు విగ్రహాలు, సూర్యుడు లేదా చంద్రుడు,

లేదా మనుషులు, జంతువులు లేదా సత్పురుషులను ఆరాధించడం. ఇవన్నీ షిర్క్ మరియు కుఫ్ర్ యొక్క రకాలు. మరియు ఎవరు దీనిపై మరణిస్తే, వారి శిక్ష నరకాగ్నిలో శాశ్వతంగా ఉండటం.

అల్లాహ్ అనేకమంది ప్రవక్తలను మరియు సందేశహరులను మనం ఈ లోకంలో ఎందుకు ఉన్నామో మరియు జీవితం యొక్క లక్ష్యం ఏమిటో తెలియజేయడానికి పంపాడు. మరియు అన్ని ప్రవక్తల సందేశం ఒకటే, అది ఇస్లాం సందేశం మరియు సృష్టికర్తను మాత్రమే ఆరాధించమని పిలుపు. కానీ కొందరు మునుపటి ప్రవక్తలు తీసుకువచ్చిన దానిని వక్రీకరించారు మరియు మార్చారు. అందుకే అల్లాహ్ చివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను పంపాడు మరియు ఆయనపై మానవజాతికి చివరి సందేశం అయిన ఖుర్ఆన్ అవతరింపజేశాడు. ఖుర్ఆన్ అల్లాహ్ యొక్క వాక్కు అని మరియు అది ఏ మార్పు లేకుండా ఉన్న ఏకైక గ్రంథం అని నిరూపించే అనేక బుద్ధి మరియు శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. మరియు ఖుర్ఆన్ లో అల్లాహ్ మనకు తెలియజేశాడు, ఇస్లాం ధర్మం తప్ప మరే ధర్మాన్ని అంగీకరించడు అని. మరియు అన్ని ప్రవక్తల సందేశం ఒకటే: అది సృష్టికర్తను ఏకదైవారాధన చేయమని పిలుపు. మరియు ఖుర్ఆన్ లో అల్లాహ్ మనకు తెలియజేశాడు, విశ్వాసుల కోసం ఒక స్వర్గం మరియు శాశ్వత ఆనందం ఉంటుందని, మరియు అల్లాహ్ తప్ప మరెవరినైనా ఆరాధించినవారికి లేదా ఇస్లాంలో ప్రవేశించడానికి

నిరాకరించినవారికి నరకం మరియు భయంకరమైన శిక్ష ఉంటుందని.

ఇస్లాం ధర్మాన్ని ఇతర మతాల నుండి ప్రత్యేకతను కలిగించేది ఏమిటంటే — ముస్లింలు మాత్రమే తగిన స్థాయిలో నమ్మదగిన జ్ఞాన మూలాల ఆధారంగా, బుద్ధినిర్ధారితమైన సాక్ష్యాలను మరియు శాస్త్రీయ సత్యాలను ఆధారంగా తీసుకుని, తమ చేతుల్లో ఉన్న పవిత్ర ఖుర్ఆన్ అల్లాహ్, సృష్టికర్త అయిన ఆయన తానే సెలవిచ్చిన వాక్యమని, అది మార్పు లేదా వక్రీకరణకు గురికాలేదు అనే విషయాన్ని నిరూపించగలుగుతారు.

ఖుర్ఆన్ మజీదు అనేది అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ ﷺ పై అవతరింపజేసిన గ్రంథం. ఇది నాలుగు వందల యేట్లకు పైగా మానవాళిని సవాల్ చేసింది — ఈ ఖుర్ఆన్‌కు సమానమైనదాన్ని, కనీసం ఒక సూరా అయినా తీసుకురావాలని. కానీ వారు అలా చేయలేకపోయారు. ఈ సవాలు నేటికీ కొనసాగుతోంది, అయితే ఎవరూ ఖుర్ఆన్‌కు సమానంగా బలాఘూతవంతమైన, వాక్పటుత్వమున్న, అద్భుతతలతో నిండి ఉన్న, శాసనపరమైన జ్ఞానంతో కూడిన వచనాన్ని తీసుకురాలేకపోతున్నారు. ఖుర్ఆన్‌లోని అద్భుతతలేమీ కేవలం భాషా వైభవం మాత్రమే కాదు, అది అత్యున్నత ఫసాహత్ మరియు బలాఘుత్‌ను కలిగి ఉంది. అంతేకాక, ఇందులో బుద్ధినిర్ధారితమైన మరియు శాస్త్రీయమైన ఆధారాలు కూడా ఉన్నాయి — ఇవి ఖుర్ఆన్ అల్లాహ్ వాక్యమేనని నిశ్చయంగా ధృవీకరిస్తాయి. కాబట్టి ఖుర్ఆన్ అల్లాహ్ వాక్యమనే స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పుడు, చైతన్యవంతమైన,

బుద్ధిమంతమైన నిర్ణయం ఏదైతే ఉండాలో — అదే ఖుర్ఆన్‌ను నమ్మడం మరియు దానిలో చెప్పినదానిని అనుసరించడం. దీనికి బదులుగా, మానవుల జోక్యంతో మార్పులకు లోనైన ఇతర పుస్తకాలను ఆధారంగా చేసుకోవడం న్యాయమవదు.

స్వచ్ఛమైన బుద్ధి మనలను సృష్టికర్త యొక్క వాక్కు వైపుకు నడిపిస్తుంది, ఆయన సృష్టిని అద్భుతంగా రూపొందించి, దాని వ్యవస్థను పరిపూర్ణంగా చేసాడు, ఇది సత్యాన్ని తెలుసుకోవడానికి అత్యంత నమ్మకమైన మూలం. ఖుర్ఆన్ భాషలోని ఈ అద్భుతం, శాస్త్రీయ వాస్తవాలు, సమగ్రమైన ధర్మశాస్త్రాలు మరియు కాలక్రమంలో మార్పులకు గురికాకుండా దాని సంరక్షణను చూసినప్పుడు, ఇది అల్లాహ్ వాక్కు అని అంగీకరించకుండా ఉండలేము.

అందువలన, ఖుర్ఆన్ లో ఉన్నదానిని నమ్మటం కేవలం విశ్వాసానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు, కానీ సత్యాలను అన్వేషించడంలో తార్కికతకు అనుగుణంగా ఉండే ఒక బుద్ధి నిర్ణయం.

అల్లాహ్ సుబ్హానహు వ తఆలా ఖుర్ఆన్ లో మనలను వ్యర్థంగా సృష్టించలేదని, నిశ్చయంగా తన ఆరాధన కొరకు సృష్టించాడని స్పష్టంగా తెలిపాడు.

ఈ ఇహలోక జీవితం మనం జీవిస్తున్నది తాత్కాలిక దశ మాత్రమే మరియు ఇది త్వరలో ముగుస్తుందని, కానీ నిజమైన శాశ్వత జీవితం పరలోకంలో ఉంటుందని, అప్పుడు విశ్వాసులు

స్వర్గంలో ప్రవేశిస్తారు మరియు అవిశ్వాసులు నరకంలో ప్రవేశిస్తారని అల్లాహ్ ఖుర్ఆన్ లో మనకు తెలియజేశాడు.

కాబట్టి మనలను శూన్యములో నుండి ఉనికిలోకి తెచ్చిన సృష్టికర్త, మరణం తరువాత మనలను మళ్ళీ జీవింపజేయటానికి ఖచ్చితంగా సామర్థ్యవంతుడు. మరియు విశ్వంలో అల్లాహ్ యొక్క సూచనలలో మన చుట్టూ ఉన్న వాటిలో, మృతులను జీవింపజేసే అల్లాహ్ యొక్క అపారమైన సామర్థ్యంపై స్పష్టమైన నిదర్శనాన్ని మనం చూస్తాము; ఎలాగైతే అల్లాహ్ పచ్చని చెట్ల నుండి అగ్నిని వెలువరించగలడో, మరియు పొడిబడిన భూమి నుండి పంటలు మరియు పండ్లను వెలువరించగలడో, మరియు తల్లి గర్భంలో వీర్య బిందువుతో భ్రూణాన్ని సృష్టించగలడో, అలాగే ఆయన సుబ్హానహు వ తఆలా మృతులను జీవింపజేసి, ప్రతిఫల దినాన వారి సమాధుల నుండి వారిని లేపటానికి సామర్థ్యవంతుడు. అల్లాహ్ ప్రతీ దానిపై సామర్థ్యం కలవాడు. మరియు దుర్మార్గుడు మరియు బాధితుడు లెక్క లేకుండా లేదా ప్రతిఫలం లేకుండా వారి జీవితం ముగియటం అన్యాయం మరియు అణచివేత.

ఒక మనిషి ఇలా ప్రశ్నించవచ్చు: "ఇస్లాం మతమే ఎందుకు? ఇతర మతాలు ఎందుకు కాదు?"

మనిషిని ఇతర సృష్టులన్నిటి కంటే గొప్పదిగా ప్రధాన విశేషత అతని బుద్ధిశక్తి (అలోచనాశక్తి). దాని పని — ఆలోచించడం మరియు సత్యాలను అన్వేషించడం.

ఇస్లాం ధర్మం హేతుబద్ధమైన మరియు సహజసిద్ధమైనది. ఇది ప్రధాన అస్తిత్వ ప్రశ్నలకు తర్కబద్ధమైన సమాధానాలను అందిస్తుంది: మనం ఇక్కడ ఎందుకు ఉన్నాము? మన జీవిత లక్ష్యం ఏమిటి? మరణం తర్వాత మన గమ్యం ఏమిటి?

ఇస్లాం సృష్టికర్తను ఆరాధనలో ప్రత్యేకపరచడం మరియు అల్లాహ్ తప్ప వాస్తవ ఆరాధ్యదైవం లేడని సాక్ష్యం పలకడం మీద ఆధారపడి ఉంది. ఇది మొదటి సాక్ష్యం, మరియు ఇస్లాంలో విశ్వాసానికి మూలం, దీని అర్థం అల్లాహ్ ఒక్కడే వాస్తవ ఆరాధ్యదైవం అని.

ఈ షహాదా (సాక్ష్యం) లో ఈ విషయాలు ఉంటాయి::

తౌహీద్ (ఏకదైవత్వం): అంటే ఏకైక ఆరాధనకు అర్హుడైన దైవం, ఆయనకు ఎలాంటి భాగస్వామీ లేడు, ఆయనకు సంతానం లేదు, ఆయనకు సమానమైన వారెవ్వరూ లేరు.

షిర్క్ నుంచి విముక్తి: అంటే, మనుషులు తయారు చేసుకున్న అన్ని విగ్రహాలను మరియు దేవతలను తిరస్కరించడం.

ఇస్లాం ప్రవక్తలందరినీ విశ్వసించమని ఆదేశిస్తుంది, కాబట్టి ముస్లిములు అల్లాహ్ ఖుర్ఆన్ లో తెలియజేసినట్లుగా ఈసా అల్లాహ్ యొక్క దాసుడని, ఆయన ప్రవక్త అని, ఆయన దైవకుమారుడు కాదని విశ్వసిస్తారు. ఎందుకంటే అల్లాహ్ అత్యంత గొప్పవాడు, ఆయనకు భార్య లేదా సంతానం ఉండటం తగదు, ఆయనకు వాటి అవసరం లేదు మరియు ఏదైనా అవసరం లేదు. అల్లాహ్ ఖుర్ఆన్ లో మాకు తెలియజేశాడు ఈసా ప్రవక్త అని, ఆయనకు అల్లాహ్ అత్యధిక అద్భుతాలను ప్రసాదించాడు మరియు

ఆయనను తన జాతి వద్దకు అల్లాహ్ యొక్క ఆరాధన వైపు పిలవడానికి పంపాడు, ఆయన (అల్లాహ్) ఎవరి భాగస్వామ్యం లేనివాడు. మరియు ఈసా తనను ఆరాధించమని ప్రజలను కోరలేదని మాకు తెలియజేశాడు, వాస్తవానికి ఆయన తన సృష్టికర్తను ఆరాధించేవాడు. కాబట్టి, మీరు అల్లాహ్ ఇష్టపడే నిజమైన ఈసా విశ్వాసిగా మారాలనుకుంటే, మీరు ఇస్లాంలో ప్రవేశించాలి.

ఈసా తన జాతిని ఏకైకుడైన అల్లాహ్ యొక్క ఆరాధన వైపు పిలిచారని మరియు షిర్క్ నుండి వారిని హెచ్చరించారని అల్లాహ్ ఖుర్ఆన్ లో మాకు తెలియజేశాడు.

తెలివిగల వ్యక్తి తనలాంటి, ఆకలితో, దాహంతో ఉండే మరియు తనకు మరణం లేదా నష్టం నుండి రక్షణ కల్పించుకోలేని అసంపూర్ణ జీవిని ఆరాధించడం తగునా?! ఓ మనిషీ, నీవు ఈసా మరియం కుమారుడిని ఎలా ఆరాధించగలవు, అతను ఆహారం మరియు నీరు అవసరమైన మనిషి, మరియు తన సృష్టికర్తకు ప్రార్థన చేసేవాడు?! దేవుడు తనకు తానే ప్రార్థన చేయగలడని బుద్ధి ఊహించగలదా?! అల్లాహ్ మహిమతో, పరిపూర్ణతలో ఏకైకుడు, సమానత లేకుండా ఉన్నవాడు, మరియు సృష్టిలోని ప్రతిదీ తన శక్తి మరియు అధికారం కింద ఉన్నది కాదా? ఆకాశములను మరియు భూమిని సృష్టించిన సృష్టికర్త ఒక శిశువుగా పుట్టి, తన సృష్టికి తాను శిలువ వేయించుకోవడం ఎలా సాధ్యం? శిలువ వేయబడేవారు మరియు చంపబడేవారు మరణించే మనుషులు, కానీ సృష్టికర్త అమరుడు,

నిద్రలేని మరియు విశ్రాంతి లేని జీవుడు, అతని మహిమ మరియు గొప్పతనం పరిపూర్ణతలో ఉండటం కాదా?

అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్ లో మనకు తెలియజేశాడు, సమస్త ప్రవక్తలు ఒకే సందేశంతో వచ్చారు, అది ఏమిటంటే తమ జాతి ప్రజలను ఏకైకుడైన అల్లాహ్ దేవుణ్ణి మాత్రమే ఆరాధించమని పిలవడం. కానీ కాలక్రమేణా కొందరు ఈ శాశ్వత సందేశాన్ని వక్రీకరించారు, ప్రవక్తలు తీసుకువచ్చిన తౌహీద్ యొక్క వెలుగును మసకబార్చారు. అందుకే అల్లాహ్ చివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం ను పంపి, ఆయన పై పవిత్ర ఖుర్ఆన్ ను అవతరింపజేశాడు, తద్వారా గత ప్రవక్తలు తీసుకువచ్చిన తౌహీద్ సందేశాన్ని పునరుద్ధరించడానికి.

## చివరిలో మేము నీకు చెప్పదలచుకున్నాము ఓ మానవుడా:

ఇస్లాం బుద్ధి మరియు సహజత్వం యొక్క ధర్మం, మరియు ఇది మహత్తర సృష్టికర్త మానవజాతికి నియమించిన ఏకైక ధర్మం. అందువల్ల ప్రతి బుద్ధిగల వానిపై ఇస్లాంలో ప్రవేశించడానికి త్వరపడాలి, అంటే అల్లాహ్ ను ప్రభువుగా, ఇస్లాం ను ధర్మంగా, మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను ప్రవక్తగా విశ్వసించాలి. ఈ ఆదేశంలో మానవులకు వేరే ప్రత్యామ్నయాలు లేవు. ఎందుకంటే ప్రళయదినాన దైవప్రవక్తల(సందేశానికి) ఏవిధంగా జవాబిచ్చారని అల్లాహ్ ప్రశ్నిస్తాడు. ఒకవేళ సత్యవంతునిగా విశ్వాసిగా ఉంటే అతనికి సాఫల్యం మరియు గొప్ప

విజయం లభిస్తుంది. మరియు ఒకవేళ తిరస్కారిగా ఉంటే అతనికి స్పష్టమైన నష్టం కలుగుతుంది.

నీవు ఈ లోకంలో నిజమైన సంతోషాన్ని మరియు పరలోకంలో విజయాన్ని కోరుకుంటే, నీ జీవితంలో తీసుకోవలసిన గొప్ప నిర్ణయం ఇస్లాంలో ప్రవేశించడం అని తెలుసుకో. నీవు ఈ మాటలను నిజమైన విశ్వాసంతో హృదయపూర్వకంగా పలకాలి: "అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వ అష్హదు అన్న ముహమ్మదన్ రసూలుల్లాహ్", ఆ తరువాత నీ మతాన్ని నేర్చుకోవడం ప్రారంభించు మరియు ఈ సాక్ష్యాలు అర్థం చేసుకున్న అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త పట్ల విశ్వాసం మరియు ఇస్లాం యొక్క స్తంభాలను పాటించడం వంటి విధులను ఆచరించు.

ఇప్పుడు దాన్ని చెప్పు, మరియు సందేహించవద్దు; ఎందుకంటే మరణం అకస్మాత్తుగా రావచ్చు, ఇంతటి ప్రాముఖ్యత గల నిర్ణయాన్ని వాయిదా వేయవద్దు, షైతాన్‌కు మంచిని నిరోధించడానికి అవకాశం ఇవ్వవద్దు, ధైర్యంగా ఉండు, మరియు నీ మార్గాన్ని కాంతి మరియు మార్గదర్శకత వైపుకు ప్రారంభించు.

ఇప్పుడు మీ నిర్ణయం తీసుకోండి, మరియు ప్రశాంతత మరియు సంతృప్తితో నిండిన కొత్త జీవితాన్ని ప్రారంభించండి.

వాస్తవానికి అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను మరియు ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడని నేను సాక్ష్యమిస్తున్నాను.

## విషయసూచిక

నీవు నీ స్వయాన్ని ప్రశ్నించుకున్నావా? నిన్ను ఎవరు సృష్టించారు? మరియు ఎందుకు? మరణంతరం ఏమి జరుగుతుంది?.................... 2

నీవు నీ స్వయాన్ని ప్రశ్నించుకున్నావా? నిన్ను ఎవరు సృష్టించారు? మరియు ఎందుకు? మరణంతరం ఏమి జరుగుతుంది?.................... 2

ఇస్లామీయ విషయాలను వివిధ భాషల లో అందించ చేయటానికి సేవ చేస్తున్న సంఘం లోని శాస్త్రీయ కమిటీ ........................................... 2

చివరిలో మేము నీకు చెప్పదలచుకున్నాము ఓ మానవుడా: ...........14

te459v2.0 - 06/09/2026